

రేవున్నా మరకాడు

బెంగాలీ మూలం
శ్రీ సతోకాంత్ గుహ

విక్టోరియా మహారాణి కాలంలో లక్ష్మీనాథుడనే మరకాడు ఉండేవాడు. అర్ధరాత్రి రెండుఝాములు మినహాయించి మిగతా అన్ని సమయాల్లోనూ తన నల్లపడవలో ప్రయాణీకుల్ని ఈ ఒడ్డు నుంచి ఆ ఒడ్డుకి, ఆ ఒడ్డు నుంచి ఈ ఒడ్డుకి చేరుస్తూ ఉండేవాడు ఏళ్ళ తరబడి వాడిదే పనిచేస్తున్నాడు.

ఇచ్ఛాపురం రేవు చాలా చిత్రమైంది. నది పేరు భానుమతి. భానుమతికి ఇంద్రజాల మహేంద్రజాల విద్యలు తెలుసు. పద్మా నదిలా ఒడ్డుల్ని కోసే తరంగాల రాపిడి లేదు. పోనీ అని మేఘనా నదికి నల్లటి నీళ్ళలా సర్వస్వం కొల్లగొట్టే దొంగదెబ్బా కొట్టదు. దామోదర్ నదిలోలాగ ఆకాశాన్ని ముంచెత్తే వరదలూ రావు. అయితేనేం భానుమతీ నదీజలాల్లో అద్భుతమైన నేర్పుఉంది. దాని అడుగున దొంగ సుడిగుండాలు గుండ్రంగా వానా వానా చెల్లప్ప తిరుగుతూ ఉంటాయి. అంతేనా? ఆకాశం పీల మేఘాలతో

> ఆశలకు అంతులేనిదే జీవితం! భానుమతి నదిలాంటి అట్టడుగు సుడిగుండాలు తనకే కోత పెట్టాయి. అమాయకులైన పరోపకారుల జీవితమూ యింతే కాదా?

అవృతమైంది. భానుమతి నదికూడా నీలంగా అయిపోతుంది, ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం ఆకాశంతో పాటు దాని రంగు మారిపోతూ ఉంటుంది. ఉదయంపూట ఎర్రటి ఉక్కులా మెరిసి పోతుంది. మధ్యాహ్నం తెల్లగా తళతళ్లాడుతుంది. సాయంత్రం బుక్కాగుండ పులుముకున్న ఆకాశంలా రక్తవర్ణంతో కనబడుతుంది.

లక్ష్మీనాధుడి ధ్యాస వీటి వేటివేపూ ఉండదు. రెండు తీరాలనీ తన్మయత్వంతో చూస్తాడు. సర్వకాల సర్వావస్థలయందూ ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డుకి, ఈ ఒడ్డుకి ప్రయాణీకుల్ని చేరేస్తూ ఉండడమే వాడిజీవితం! తనదెంత సుఖమైన బ్రతుకో కదా అని పడవ నడుపుతూ అప్పుడప్పుడు వాడు అనుకుంటూ ఉంటాడు. రెండు తీరాల మధ్య పడవ నడపడంలో వాడి రోజులు ఎంతో హాయిగా గడిచి పోతున్నాయి!

వాడు చూస్తూ ఉండగా అవతల ప్రపంచం ఎంతలా మారిపోతోందో ఎంత కొత్త రూపాన్ని పొందుతోందో వాడికి తెలియనే తెలీదు. వాడు ముందు దూరంగా వాయవ్యంగా ఉన్న అఫ్ఘన్ స్థానంలో గొప్పవాళ్ళ మధ్య యుద్ధం జరుగుతోందన్న సంగతే వాడు ఎరగడు. వాడివెనక దూరంగా దక్షిణదేశంలో మరాఠా పీష్వాలు ఇంగ్లీషువారి చేతిలో చిత్తుగా ఓడిపోయేరనీ వాడికి తెలియదు. వాడికి కుడివేపూ ఎడమవేపూ దూర దూరంగా ఉన్న ప్రాంతీయ రాజ్యాల అదృష్టం మట్టిలో కలిసిపోతుందన్న విషయం వాడు ఎరగడు. టెలిగ్రాఫ్ తీగతో ఓ నిమిషంలో మనిషి కబురు వెయ్యి మైళ్ళ దూరం చేరుతోందన్న సంగతీ తెలీదు. ఇచ్ఛాపురానికి పదికోసుల దూరంలో రైలుపట్టాలు పడ్డట్టుగాని, దాని మీద గుఱ్ఱం లాగని చిత్రాతిచిత్రమైన బండి నడుస్తోందని గాని వాడికి తెలీదు. ప్రపంచం యావే మారిపోయిందనీ చరిత్ర సరికొత్తగా మళ్లీ వ్రాయబడుతోందనీ ఎరగడు, ఇంకెన్నెన్నో ఇలాంటి విషయాలు అద్భుతమైనవి ఈ మరకాడికి తెలియనే తెలివు.

అయితే అప్పుడప్పుడు ఈ సంగతులు కొద్దికొద్దిగా వాడిచెవినీ పడుతున్నాయి. చిత్రవిచిత్రమైన ప్రయాణీకుల్ని రేవు

దాటిస్తూ ఉంటాడు. వాళ్ళలో రకరకాలైన వాళ్ళు ఉంటారు. వాళ్ళు చెప్పగా ఈ కొత్త ప్రపంచపు సంగతులెన్నో విన్నాడు. వాళ్ళు చెపితేనే కలకత్తా పట్నంలో వీధులంట గొప్పగొప్ప నల్ల దొర బాబుల పెట్టె బళ్ళు, బగ్గీలూ తిరుగుతాయని వాడికి తెలిసింది. ఆ నల్ల దొరలు కాళీఘాట్‌కి పూజ చెయ్యడానికి దొంగతనంగా వెళ్తారనీ బంగాళాదేశంలో ఎన్నో పట్నాల్లో రాత్రివేళప్పుడు వీధుల్లో కిరోసిన్ దీపపు స్థంభాలు వెలుగుతాయని విన్నాడు, "ఎంత వింతో కదా! ఈ భూలోకం స్వర్గాన్ని తల దన్నుతోంది!" అనుకునేవాడు లక్ష్మీనాధుడు. ఎందుకంటే స్వర్గంలో వీధులంటే దీపాలు వెలుగుతా యని వాడు ఎప్పుడూ వినలేదు.

ఒకొక్కొక్కసారి వాడికి ఆశ పుట్టేది. సెలవు పుచ్చుకుని పట్నం చూసివద్దామని పించేది. ఆ కలకత్తా నగరపు వింతలన్నీ కొంగిచూసి వద్దామనుకునేవాడు. అయితే తన పడవవేపు చూసి గట్టిగా నిట్టూర్పు విడిచేవాడు. వాడికి సెలవేది? వాడు వెళ్ళి పోతే ఇచ్ఛాపురం రే ...వ ఎవరు నడుపుతారు? ప్రః ...ల్ని ఈ ఒడ్డు నుంచి ఆ ఒడ్డుకి ఎవరు చేరవేస్తారు?

"నువ్వెళ్ళి పట్నం చూసిరా. నీరేవుని నేను కనిపెట్టుకుంటాను" పక్క ఊరు మరకాళ్ళ చిన్నోడు ఓ రోజు వాడితో అన్నాడు. కాని లక్ష్మీనాధుడికోరిక సీసరికి చల్లారిపోయింది.

"అబ్బే. అదెలా కుదురుతుంది? ఈ రేవులో ప్రతి అల్లాయిటుల్లాడువాడు గడివెయ్యగల డనుకున్నావా?" బుర్ర అడ్డంగా తిప్పి లక్ష్మీనాధుడు ఎంతో గంభీ రంగా అన్నాడు.

ఇల్లాగా ఎన్నో ఏళ్ళు గడిచిపోయేయి. ప్రపంచం ఏం మారలేదు. అక్కడ చరిత్ర ఆగిపోయి అలాగే ఉంది. అదే నది నదీజలాలు, అదే రేవు పడవ ప్రయా ణీకుల గుంపు, ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డుకి సర్వసమయాల్లోనూ ప్రయాణీకుల్ని రేవు దాటించే లక్ష్మీనాధుడు!

ఓ రోజు ఎండ వాలిపోతోంది. ప్రయా

● "నాన్నా! నాకు జ్యోతిలక్ష్మి డాన్సు చూపించవూ?" అని అడిగాడు నాగేశ్వ కొడుకు తండ్రిని.
"ఆ డాన్సెందుకు బాబూ?" అని అడిగాడు తండ్రి.
దానికి ఆ అబ్బాయి "మరేమో జ్యోతిలక్ష్మి మో మన చెల్లాయిలా ఓ డ్రాయరు తోనే వుండి ఎంచక్క వుంటుంది ..." అన్నాడు.
తండ్రి వెల్లమొహం వేశాడు.

—కె. రవీంద్రప్రసాద్, అంకలకుదురు



తీకుల్లో ఓ వింతమనిషి పడవ ఎక్కేడు. నీలంరంగు బట్టలు వేసుకున్నాడు. నీలం టోపీ పెట్టుకున్నాడు. పడవ ఒడ్డు వదిలింది. ఆ మనిషి లక్ష్మీనాధుడితో కబుర్లలోకి దిగేడు.

"ఎన్నేళ్ళబట్టి గడేస్తున్నావు?"

"ఏభై ఏళ్ళ బట్టీ."

"ఏమిటేమిటీ? ఏభై ఏళ్ళ కాలంలో నదులా ఎండిపోయి మైదానాలవుతాయి, మళ్ళీ మైదానాలు నీటితో నిండి నదులవుతాయి. నువ్వు ఏభై ఏళ్ళబట్టి పడవ నడుపుతున్నావా?" ఆ మనిషి ఎవరోగాని చిత్రంగా ఉన్నాడే! ఏభై ఏళ్ళ గడవేసి పడవ వడపడంలో అంత ముక్కుమీద నేలవేసుకోవల్సిందేముందో! అని లక్ష్మీనాధుడు మనసులో అనుకున్నాడు.

"ఏ ఏ జిల్లాల్లో ఏ ఏ నదుల్లో పడవ నడిపేవో చెప్పు....చెప్పూ వింటాను.

"ఎక్కడెక్కడో ఏమిటి? ఈ భాను మతీ నదిలో ఈ ఇచ్ఛాపురం రేవులోనే."

ఆ మనిషి ఆశ్చర్యంతో అలా ఉండిపోయేడు. లక్ష్మీనాథుణ్ని నకశిఖపర్యంతం ఎగాదిగా చూసేడు. "ఎంత వింత! ఏభై ఏళ్ళు! ఈ భానుమతీ నదేనా! ఈ ఇచ్ఛాపురం రేవేనా?"

లక్ష్మీనాధుడుకి లోలోపల కోపం వచ్చింది. ఏం ఈ భానుమతీ జలాలు, ఈ ఇచ్ఛాపురం రేవు అంత తీసిపోయేయా? ఈ నీరు, ఈ ఆకాశం పగలూ రాత్రీ ఎన్నెన్ని రంగుల్లో కనపడతాయో ఆ మనిషికేం తెలుసు? ఈ నదీజలాల్లో

ఉండుండి ఎన్నెన్ని చిత్రవిచిత్ర జంతువులు నీటిఅడుగునుంచి తొంగిచూస్తాయో పడవనిచూసి అట్టడుక్కి మునిగిపోతాయో. ఆకాశంలో ఎన్నెన్ని రంగుల పక్షులు తెలివి దూరదేశాలనుంచి ఎగురుతూ వస్తాయో ఆ మనిషేం ఎరుగును? ఓరోజు ఈ రేవు కెదురుగా ఉన్న మైదానానికి ఆవల ఉన్న అడివిలోంచి ఓ లేడి వచ్చి ఈ రేవునీ, పడవనీ ఆశ్చర్యంగా చూస్తూ నిల్చున్న సంగతి ఆ మనిషికి మొదలే తెలీదు.

ఆ వింతమనిషి లక్ష్మీనాధుని కివేవీ చెప్పే అవకాశం ఇవ్వలేదు.

''ఏభై ఏళ్ళు కాదనుకో, నేను నీటిలో ఇరవై ఐదేళ్లుగా పనిచేస్తున్నాను. అయితే ఆ నీ రెక్కడ? ఈ నీ రెక్కడ!''

ఎన్నో విషయాలు తెలిసినవాడిలా బుర్రూపుతూ ఆ వింతమనిషి అన్నాడు.

''అది, బంగారంరంగునీరుకాబోలు!'' ఆశ్చర్యంతో అడిగేడు లక్ష్మీనాథుడు

''ఊహూఁ బంగారపు రంగు కాదు. ఆ జలాలు సముద్ర జలాలు. వాటిరంగు నీలం. ఆకాశంకన్నా నీలం.'' నవ్వుతూ చెప్పే డా మనిషి.

'ఓహో అందుకే కాబోలు ఈ మనిషి నీలంరంగు బట్టలు వేసుకుంటు!' అనుకున్నాడు లక్ష్మీనాధుడు.

''సముందరం! సముందరం! ఎక్కడుంది? ఇక్కడికి చాలా దూరమా!'' కాస్సేపు ఊరుకుని అడిగేడు లక్ష్మీనాధుడు.

''చాలాదూరం కాక ఏమిటి? ఈ ఖానుమతీ నదిఉందా? ఇదివెళ్లి రూపవతిలో కలుస్తుంది. రూపవతి పోయి ఇచ్ఛామతిలో కలుస్తుంది. ఇచ్ఛామతి గంగానదిలో కలుస్తుంది. గంగానది వెళ్లి ఉపసాగరంలో కలుస్తుంది. ఉపసాగరం సాగరంలోనూ. సాగరం మహాసాగరంలోనూ కలుస్తాయి ఉత్తిసముద్రంకాదది. మహాసముద్రం, దాన్నే మహాసాగరం అని కూడా అంటారు, ఆ సాగరాన్నే పెద్దపడవలో నేను దాటిస్తాను. నేనొక్కణ్నే కాదు. మేం. మేం అంటే. వేలకొద్దీ మనుష్యులం ఆ పెద్దపడవలో పనిచేస్తున్నాం.''

మహా ఆశ్చర్యంతో ఊపిరి బిగపెట్టి ఇదంతా లక్ష్మీనాధుడు విన్నాడు. ఆవింత మనిషి మహాసాగరం కధ మహా సాగరాన్ని పెద్దపడవలో దాటించే వింత కధ చెప్పకు పోతున్నాడు. ఈ తీరంనుంచి ఆ తీరానికి మహాసాగరంలో చేరేకధ! వాళ్ళ సముద్రపురేవు పడవ మహా సాగరంలో తెల్లటి నురుగును వెదజిమ్ముతూ ఎన్నో వేల మైళ్ళు వెళ్లుతుంది. అది ఇలాంటి మామూలు పడవ కాదు. ఓడ పెద్దఓడ, దాన్ని ఈ రేవు పడవలాగ గడ వేసి నడపక్కర్లేదు. పూర్వం అంటే

చాలారోజుల క్రితం ఎన్నో తెరచాపలు కట్టి నడిపించేవారు, ఇప్పుడు ఆవిరి యంత్రంతో నడుస్తుంది. ఆఓడ ఇలాంటి అలాంటి ఓడా? పెద్ద మేడ! అందులో ఓ ఆటలేమిటి, ఓ పాట లేమిటి. డాన్సు లేమిటి, ఓ విందు భోజనాలేమిటి అన్నీ అవుతాయి, దాంట్లో ఎన్ని దీపాలు ఎన్ని దీపాలు! రాత్రి చీకట్లలో పర్వతమెత్తు సముద్రతరంగాలమీద ఉయ్యాలలూగుతూ ఆ ఓడ నడుస్తుంది. దూరంనుంచి చూస్తే పెద్ద శరీరంతో కొండచిలువ నూరేసి మణుల మధ్య పాకుతోందేమో అని పిస్తుంది!

కాస్సేపు గుక్కతిప్పుకున్నాక ఆ వింత మనిషి మళ్ళీ చెప్పడం మొదలెట్టాడు.

"అదేం భానుమతీరేవా! ఆ సముద్రానికి ఎన్ని రేవులు! ఎన్ని దేశాలు? ఎన్ని రాజ్యాలు? ఎన్ని రాజదానులు? ఎన్నో వేల మైళ్ళదూరంలో ఉన్న రేవులకి ఆ ఓడ తీసుకువెళ్తుంది, ఎంతమంది మనుష్యులు! ఎన్నెన్నిపట్టణాలు! ఎన్నెన్ని ఓడరేవులు! లక్షేసి రూపాయలు ఖర్చు పెట్టి సముద్రాన్ని దాటివెళ్ళారు, దానికేం ఓ లెక్కా పత్రమా? ఎప్పుడెప్పుడో ఏమిటి? రాజకుమారుళ్లు ఎప్పుడూ అలా సముద్రం దాటి పైదేశాలకి వెళ్తూనే ఉంటారు. ఇదిగో కిందటేడే మా ఓడలో ఈజిప్టురాజకుమారులు విదేశానికివెళ్లేరు!"

ఉలుకూ పలుకూ లేకుండా కదలకుండా మెదలకుండా నిశ్చలంగా కూర్చున్న లక్ష్మీనాథుణ్ని చూసి ఆ వింత మనిషి లోలోపల ఏమనుకున్నాడో ఏమో కాని పడవ ఒడ్డుచేరేసరికి లక్ష్మీనాథుడి పక్కనే వెళ్ళి కూర్చున్నాడు.

"ఏం లక్ష్మీనాథ్! రావాలని ఉంటే నాతో రా! ఆ ఓడలో నీకు మరికాడివని ఇప్పిస్తాను" అన్నాడు.

"ఓడలో పని నువ్వు ఇప్పించగలవా!" ఎంతో పొంగిపోతూ అడిగేడు లక్ష్మీనాథ్.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సాతో
ఉపశమనము పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు !
OOI 327/1 TG

''ఓస్ అదేం పెద్ద ఘనకార్యమా! ఓడకస్తాను నాకు బాగా తెల్సు నేను చెప్తే చాలు నిన్ను తీసుకుంటాడు.''

''అలాగా? అయితే రేపొద్దున్నే రా! మునసబుగారి ఇల్లు చాలా దూరం. ఒకటి న్నర కోసులు నడిచివెళ్ళాల. ఈ రాత్రి వారి ఊరికివెళ్ళి నా పనికి రాజీనామా ఇచ్చిరావాలి, ఈ రాత్రే వెళ్ళవస్తాను. పొద్దున్నే తప్పకుండా వస్తావా? మర్చి పోతేం!'' అన్నాడు లక్ష్మీనాథ్.

''ఛ నే నీలా మాటఇచ్చి ఎగ్గొట్టె వాణ్ని కాను'' నవ్వుతూ లక్ష్మీనాథుడి వీపుతట్టి ఆ వింతమనిషి చెప్పేడు.

ఆ రోజు రేవునుంచి లక్ష్మీనాథుడు ఇంటికి వెళ్లేసరికి అర్ధరాత్రి అవబోతోంది. వాడి మనస్సు ఉద్విగ్నమై ఉంది. ఏదో ఇంత తిని, కాస్సేపు అలసట తీర్చుకుని రాజీనామా ఇవ్వడానికి మూడు మైళ్ళ దూరంలో ఉన్న ఊరికివెళ్ళాలి. రేవు పని ఎలా ఆగిపోయింది? రేవు కట్టేడానికి వీల్లేదు. సరిగ్గా సమయానికి కబురు చెయ్యకపోతే కొత్త మరకాడు పనికి కూడిరి రాలేడు. కొత్తమరకాడు రాకపోతే లక్ష్మీనాథుడికి సెలవు దొరకదు. తొందర తొందరగా ఆడుతూ పాడుతూ నాలుగు మెతుకులు తిన్నా ననిపించుకుని వాడు ఊరికి బయల్దేరేడు.

ఆయాసంతో రొప్పుతూ వాడు నడు స్తున్నాడు. మహా సముద్రంలో వింత లతో నిండిఉన్న పెద్ద ఓడ వాణ్ని పిలు స్తోంది. ఆ సముద్రంలో నీలపు కెరటాలు పర్వతం అంతమీదకి లేచి విరిగిపడుతూ ఉంటాయి, పెద్దపెద్ద తిమింగిలాలు నీటిని ఫౌంటన్‌లా మీదకి చిమ్ముతూ చెప్పలే నంత వేగంతో తిరుగుతూ ఉంటాయి. ఆటపాటలతో, నవ్వులతో ఎగిరిపోయేటోడ —ఆ సముద్రం, సంచల తరంగాలు, ఆ ఆకాశం—వాటిలో వాడి మనస్సు లగ్న మైపోయింది. ఏభై ఏళ్ళ తర్వాత అస్సలు ఓడదగ్గర్నుంచి వాడికి పిలుపువచ్చింది.

వాడు నడుస్తున్న మైదానానికి అటు వేపునుండి ఎవరో వాడి కెదురువచ్చేరు. ఆ వచ్చే మనిషి లక్ష్మీనాథుణ్ని చూసి ఆగి పోయి గట్టిగా కేకేసి పిల్చేరు.

''లక్ష్మీనాథ్!''

లక్ష్మీనాథుడి ఆలోచనలూ, కలలా

''సినిమా ఎలా ఉందోయ్?''

''చాలా కామెడీగా ఉంది. హీరో హీరోయిన్లు చచ్చిపోయే సీను మరీ మరీ నవ్వు తెప్పిస్తుంది.

—పెలిచేటి శ్రీనివాసరావు, కాకినాడ.



చెదిరిపోయేయి. ఎదురుగా ఉన్న మనిషిని చూసేడు.

"లక్ష్మినాధ్, ఇంతరాత్రప్పుడు ఎక్కడికి వెళ్తున్నావ్?" ఆ మనిషి అడిగేడు.

"రేవుపనికి రాజీనామా ఇవ్వడానికి మునసబుగారి ఇంటికి వెళ్తున్నాను. రేపొద్దున్నే మహాసముందరంలో మరకాడిగా వెళ్ళిపోతాను." చెప్పేడు లక్ష్మినాధ్.

"రేపొద్దున్నే?"

"ఆఁ రేపొద్దున్నే! నీలం బట్టలు కట్టుకున్న ఆ వింతమనిషికి మాటిచ్చేనుగా!"

"నువ్వెళ్ళిపోతున్నావ్ లక్ష్మినాధ్! మరోదారి ఏదో నువ్వే చెప్పు" ఎంతో గాభరాతో అడిగే డా మనిషి. వాడిమొహం నల్లగా మాడిపోయింది.

ఆ మనిషిని లక్ష్మినాధుడు తేరిపార చూసేడు. కాని వాడికి ఆ మనిషి ఎవరో జ్ఞాపకం రాలేదు.

"నువ్వెవరివి? దారేమిటి?" ఆశ్చర్యపోతూ అడిగేడు లక్ష్మినాధ్.

"ఇన్నాపురంలో ఉండడానికి వస్తున్నాను. కొద్ది రోజుల్లో నా చిన్న కొడుకు కూడా వస్తాడు.

"అదా!"

"నది దాటాలి కదా! నువ్వెళ్ళిపోతే ఎలాగా అని బెంగగా ఉంది."

''దానికంత బెంగ ఎందుకు? నే వెళ్ళి పోతే కొత్త మరకాడు మరోడు ఎటూ రేవుకి వస్తాడు. వాడే మిమ్మల్ని రేవు దాటిస్తాడు.''

''అదేంకాదు లక్ష్మీనాథ్, నీకు తెల్సు కదా! భానుమతిలో ఎన్నెన్ని సుడిగుండా లున్నాయో! అ సుడిగుండాల్ని తప్పిస్తూ పడవ నడపడం ప్రతీవాడికీ వస్తుందా? నా కొడుకు సుడిగుండానికి చిక్కి మునిగి చచ్చిపోతా దేమో అని భయంగా ఉంది'' ఆ మనిషి తలాడిస్తూ అన్నాడు.

"ఆఁ, ఆ మాట నిజమే! సుడిగుండా లున్నాయి. పడవని కాస్త నేర్పుతో నడ పాలి. అయినా మునసబుగారు మరీ చేత కాని వాజమ్మని మరకాడిగా ఎందుకు వేసారు' లక్ష్మీనాథ్ పైకి అందంఅయితే అన్నాడేకాని పక్కఊరి మరకాళ్ళ చిన్నా డితో తనే అన్నమాట జ్ఞాపకం వచ్చింది. ''ఇచ్ఛాపురం రేవులో పడవ నడపడం ప్రతి అల్లాయిటుల్లాయివాడి పవేం కాదు!" లక్ష్మీనాథుడి జవాబుతో ఆ మనిషికి తృప్తి కలగలేదు.

''లక్ష్మీనాథ్! నా కొడుకు రేవు దాటి ఇచ్ఛాపురం వచ్చేవరకూ కాస్త ఉండవా?" ఎంతో ఆదుర్దాతో ఆ మనిషి అడిగాడు.

''అబ్బే, అలా ఎలా కుదురుతుంది అన్నా? రేపు మహా సముందరానికి నేను వెళ్ళితీరాలి!" మొహం కాస్త మాడ్చుకుని వీలుపడదని బుర్రూపుతూ చెప్పేడు లక్ష్మీ నాథుడు.

ఆ మనిషి లక్ష్మీనాథుడి మొహం వేపు చూసి మళ్ళీ ఏదో అనబోయి ఏమీ అనలేక వెళ్ళిపోయేడు.

అయానంతో రొప్పుతూ లక్ష్మీనాథుడు పరుగు పరుగున మళ్ళీ నడక మొదలెట్టేడు. ఒంటి గంటన్నరకి మునసబుగారింటికి వెళ్ళకపోతే పని కాదు. నడుస్తున్నవాడల్లా హఠాత్తుగా ఓ దగ్గర ఆగిపోయేడు. వాడికి ఆశ్చర్యం వేసింది. వాడి మనస్సులో మహాసముద్రంతో పాటు మరో చిత్రం కూడా కనిపించింది. మనసులో ఉన్న ఆ చిత్రం మెల్లి మెల్లిగా కళ్ళ ముందర కొట్టొచ్చినట్టు కనిపించసాగింది. ఇచ్ఛా పురం రేవులో ఏడేళ్ళ చిన్న పిల్లాడు నిల్చుని ''లక్ష్మీనాథ్! లక్ష్మీనాథ్!'' అని పిలుస్తున్నాడు. భానుమతీరేవులో కొత్త మరకాడు పడవలో కూర్చుని ఉన్నాడు. వాడు ఆ పిల్లాణ్ణి పిల్చి ''రా, చిట్టిబాబూ! నది దాటిస్తాను రా'' అన్నాడు. కాని ఆ పిల్లాడు బుర్ర అడ్డంగా తిప్పి ''నేన్రాను. నీ పడవలో నే నేనెక్కను. లక్ష్మీనాథు డొచ్చే వరకూ ఇక్కడే కూర్చుంటాను లక్ష్మీనాథుడొచ్చేకే నేను రేవు దాటతాను'' అన్నాడు. కొత్తమరకాడు పిల్లాడి మాట లని లక్ష్యపెట్టకుండా బలవంతంగా తీసి కెళ్ళి పడవలో కూర్చోపెట్టేడు. భానుమతీ నదిలో దొంగ సుడిగుండాలు తిరుగు తున్నాయి. పడవ వెళ్ళేతోవలో ఎన్నెన్నో గుండాలు పాతాళానికి ముంచేసే వి ఉన్నాయి. వీటి వేటివేపూ కొత్త మరకాడి దృష్టే లేదు. వాడు పడవని వదిలేసేడు.

''ఆగు ఆగు. పడవ వదలకు, ఆగూ! ఆ పిల్లాణ్ణి నేను రేవు దాటిస్తాను....'' లక్ష్మీనాథ్ గట్టిగా పిచ్చివాడిలా అరిచేడు.

ఇలా అరిచేక వాడి ముందున్న మాయంతా కరిగిపోయింది. పిండారబోసినట్టు వెన్నెల. ఆకాశం కింద బట్టబయలు మైదానంలో నిల్చుని ఉన్నాడు. వాడు ఎవరిని అరిచి ఏమిటిలా చెప్తున్నాడు? గజగజా వణికిపోతూ ఎవరితో మాట్లాడుతున్నాడు? ఇదంతా ఏమిటి? కలా? మాయా? ఏరీ? ఎక్కడా ఎవరూ లేరే!

''అయ్యో లక్ష్మీనాథ్! ఎక్కడికి వెళ్ళిపోతున్నావ్? నువ్వెళ్ళిపోతే ఇచ్ఛాపురం రేవు ఆగిపోతుంది.'' ఎవరో హద్దుల్లేని ఆకాశంలోంచి పెద్దగా నిట్టూర్చి గట్టిగా అన్నారు!

''ఏమిటిదంతా? ఇలా అవుతోంది?'' అనుకున్నాడు లక్ష్మీనాథ్. వెనక్కి తిరిగి చూసేడు.

'మేమంతా ఇచ్ఛాపురం రేవు దాటిసస్తాం. నువ్వెళ్ళిపోతే మమ్మల్ని రేవు ఎవరు దాటిస్తారు?'' ఎంతోమంది ప్రయాణీకులు ఎంతో దూరం నుంచి అంటున్నారు.

''అయితే నిజమా?'' లక్ష్మీనాథుడు లోలోపల అనుకున్నాడు. వాడు వెళ్ళిపోతే ఖానమతి నీటి సుడిగుండాల్ని తప్పిస్తూ పడవని నడిపే మరకాడు ఎవడూ ఉండేవుండడు. వాడు వెళ్ళిపోతే ఇచ్ఛాపురం రేవు ఆగిపోతుందా? రాత్రి వెన్నట్లో ఇచ్ఛాపురం రేవు వాడి మనసంతా అభిమానంతో నిండిపోయింది. మహాసముద్రం—దాన్ని దాటించే పెద్ద ఓడ— వాటినీ మరిచిపో లేకుండా ఉన్నాడు. రెండింటి మధ్యా పడి వాడి మనస్సు గిల గిల్లాడింది. రెండు చేతులూ పైకెత్తి నమస్కరించి దేవుడికి మొర పెట్టుకున్నాడు.

''ఓ ప్రభూ! ఇచ్ఛాపురం రేవు దాటే వాళ్ళ కోసం, వాళ్ళని రేవు దాటించడం కోసం ఇక్కడే ఉండిపోతున్నాను. నన్ను ఎక్కువ కాలం ఈ చిన్న పడవలో మరకాడుగా ఉంచకు. మహాసముద్రంలో ఓడ నడపడానికి పంపు.''

మర్నాడు తెల్లారుతూనే ఆ నీలం బట్టల మనిషి వచ్చేడు. లక్ష్మీనాథుడు ఇంట్లో లేడు. ఆ మనిషి ఆశ్చర్యపోయి రేవు వేపు చూసేడు. రేవులో ప్రయాణీకులు పడవ ఎక్కుతున్నారు. పడవలో లక్ష్మీనాథుడు నిల్చుని ఉన్నాడు.

''కొత్త మరకాడు వచ్చినట్టు లేదే!' రేవు కెళ్ళి లక్ష్మీనాథుణ్ణి అడిగేడు.

"లేదు. రాలేదు."

"పొద్దున్నే నాతో వస్తానని చెప్పేవు. మనస్సు మారిపోయిందా?''

''లేదన్నా. మహాసముందరంలో ఓడ నడపాలని చాలా కోరికగా ఉంది. అయితే ఏం చెయ్యను? ఎంతమందో రేవు దాటి

టానికి వస్తున్నారని కబురుతెలిసింది. నేను నీతో వచ్చేస్తే వాళ్ళు రేవు దాటలేరు.''

''అయితే నేనెన్ని రోజులు ఇక్కడుండనూ? నువ్వొచ్చేటట్లయితే....''

''నువ్వేళ్ళు అన్నా! వాళ్ళంతా రేవు దాటడానికి ఎప్పుడొస్తారో ఖచ్చితంగా తెలీదు. వాళ్ళొస్తారన్న సంగతి నిన్న రాత్రి గుర్తుకు వచ్చింది.''

''పావయితే! ఇక్కడే ఈ పాచిపోయిన కుళ్ళు రేవులో పడవ నడుపుతూ పడి ఉండు. పెద్ద ఓడలో మరకాణ్ణి చేద్దామని అనుకున్నాను. నీ నుదుటిని రాసి లేందే! ఆ మనిషి వెళ్ళిపోతున్నాడు లక్ష్మీనాధుడు గభాల్న వాడి చెయ్యి పట్టుకున్నాడు.

''అన్నా! కోపం తెచ్చుకోకు. నీ పై విలాసం ఇయ్యి, నీ నగరికి వస్తాను. మహాసముద్రంలో ఓడలోకి వస్తాను.'' జేబులోంచి ఓ కాగితం ముక్క తీసి ఆ మనిషి లక్ష్మీనాధుడి చేతికిచ్చేడు.

''ఇదే నా విలాసం. సంవత్సరానికి ఓసారి ఇంటికి రావడానికి సెలవు దొరుకుతుంది. ఆ తారీఖున కలకత్తా గంగారేవుకి వస్తే నన్ను కలుసుకోవచ్చు.''

ఆ మనిషి వెళ్ళిపోయేడు. లక్ష్మీనాధుడు గట్టిగా నిట్టూర్చి ప్రయాణీకులతో నిండి ఉన్న పడవని వదిలేడు.

ఇది అయి ఎన్నో రోజులయింది. ఎంతోమంది ప్రయాణీకులు ఈ గట్టునుంచి ఆ గట్టుకి, ఆ గట్టు నుంచి ఈ గట్టుకి నది దాటి వెళ్తున్నారు. భానుమతీ నదిలో ఆరు ఝాములూ పడవ నడుస్తూనే ఉంది. ఈ రోజు అందరి ప్రయాణీకుల్ని దింపేస్తే తనకి సెలవు దొరుకుతుందని ప్రతీ రోజూ లక్ష్మీనాధుడు అనుకుంటూ ఉండేవాడు. ఈ రోజుతో తనకి సెలవు అని ప్రతీ రోజూ అనుకునేవాడు. రాత్రి పక్కమీద పడుకుని దేవుడికి మొర పెట్టుకునేవాడు.

''ప్రభూ! ఇంక సెలవిప్పించు.''

''వద్దు-వద్దు. నువ్వెళ్ళొద్దు లక్ష్మీనాథ్. మేం ఇచ్ఛాపురం రేవు దాటడానికి వస్తున్నాము. ప్రస్తుతానికి నువ్వు వెళ్ళొద్దు.'' ఎంతో దూరంనుంచి ఎంతమందో అంటున్నట్టు వాడికి వినిపించేది. మహా సముద్రాన్ని చూడాలన్న కోరిక రోజురోజుకీ పెరుగుతోంది.

''ఓ ప్రభూ! పరాత్పరా! ఇంకా ఎంత

● నిర్మాత పత్రికా విలేఖరితో :—మా సినిమా చూస్తున్నంతసేపూ ప్రేక్షకులు తప్పట్లు కొట్టాల్సిందే!

పత్రికా విలేఖరి :—ఏం జేశారేమిటి?

నిర్మాత :—ప్రతీ షాట్‌లోనూ గాంధీ నెహ్రూల బొమ్మలు పెట్టాం.

—వెలిచేటి శ్రీనివాసరావు, కాకినాడ.



మంది ప్రయాణీకుల్ని నా కోసం పంపుతున్నావు? నా రోజు లైపోతున్నాయి. మహాసముందరంలో ఓడనడపడం అదే లేదు' ఓ రోజు ఎంతో దుఃఖంతో దేవుణ్ని ప్రార్థించాడు.

"ఛత్. ఇలా అయితే ఇంకెన్నిరోజులవుతుందో! ప్రయాణీకుల్ని రానీ, వచ్చి వెళ్ళిపోనీ, వాళ్ళకి నేనేం పత్రం రాసి యిచ్చేనా? వాళ్లని నేనే రేవుదాటిస్తానని" ఆ రోజు లక్ష్మీనాధుడు అనుకున్నాడు. ఆ రోజు రాత్రి తన బట్టలూ. డబ్బూ దస్కం అంతా మూట కట్టుకున్నాడు. మర్నాడు కలకత్తా గంగారేవుకి వెళ్లాడు. మూటకట్టేక కాస్త నడుం చేరేసేడు.

ఉన్నట్టుండి వాడికి జ్ఞాపకం వచ్చింది. ఎన్నోరోజులక్రితం మునసబుగారింటికి రాజీనామా యివ్వడానికి వెళ్తున్నప్పుడు దారిలో ఎవరో అపరిచితవ్యక్తి తన కొడుకుతో రేవు దాటతానని చెప్పేడు. ఆ రాత్రి ఆ మైదానంలో ఓ కలలా వాడికి కనిపించింది. ఆ చిన్నపిల్లాణ్ని అల్లాయిటుల్లాయి చేతకాని కొత్తమరకాడు రేవు దాటింప బోయేడు. అదిచూసి "ఉండు, ఉండు ఆ పిల్లాణ్ని నేను దాటిస్తానని తను గట్టిగా అరిచేడు. ఆ కుర్రాడు రేవు దాటేడా! లేదే! సంవత్సరమైపోయింది. ఇంకా రాలేదు. సంవత్సరం పొడుగునా రేవు దాటించిన యాత్రికుల్ని ఒక్కొక్కర్ని

లక్ష్మీనాథుడు జ్ఞాపకం తెచ్చుకున్నాడు. ఈ ఏడు ఎవరూ కుర్రాడు రేవు దాటినట్టు వాడికి గుర్తు రాలేదు. ఆ పిల్లాణ్ని రేవు దాటిస్తానని అన్నాడు. అయ్యో! ఆపిల్లాడు వచ్చేవరకూ వాడికి సెలవులేదు. చీకట్లోనే తను కట్టుకున్న మూటని విప్పేయడం మొగలెట్టేడు.

''ఎవరది?'' బార్లా తెరిచి పెట్టి ఉన్న వీధి గుమ్మంలోంచి చూసేడు. నిర్జనంగా ఉన్న రేవులో ఓ పిల్లాడు నిల్చుని ఉన్నాడు. ఎగ శ్వాసతో రొప్పుతూ లక్ష్మీనాథుడు రేవుకి పరిగెట్టుకు వెళ్లేడు. అమ్మయ్య! ఆ పిల్లాడు వచ్చేసేడు. వాణ్ణిరేవు దాటించేస్తే తనకి సెలవు దొరుకుతుంది. మహా సముద్రంలో ఓడనడిచే అవకాశం దొరుకుతుంది.

''రా. రా. పడవలోకి రా'' కట్టేసి ఉన్న పడవని విప్పి లక్ష్మీనాథుడు పిల్లాణ్ణి పిలిచేడు. పిల్లాడు నవ్వుతూ పడవ ఎక్కేడు.

చాలా ఆలస్యంగా వచ్చేనా లక్ష్మీనాథ్! సంవత్సరం కితం రావల్సినమాట! మహా సముద్రంలో ఓడ నడపడానికి ఆలస్యం అయిపోయింది కదూ!" పిల్లాడు నవ్వుతూ అడిగేడు.

లక్ష్మీనాథుడు ఇంత తియ్యటి మాటల్ని తన బతుకులో ఎప్పుడూ వినలేదు.

అవుననుకో అయినా నువ్వు రాకుండా నేనెలా వెళ్ళగలను బాబూ! భానుమతి సుడిగుండాల సంగతి ఎరగనా? సర్లే నువ్వొచ్చేసేవ్! ఇంక ఈ ఇచ్ఛాపురం రేవువదిలేసి మహాసముద్రానికి వెళ్తాను."

''నిజంగా'' నవ్వుతూనే అడిగేడు పిల్లాడు. పడవ ఒడ్డు చేరింది.

లక్ష్మీనాథ్! నువ్వేమో వెళ్లిపోతావ్! కొత్తమనకాడికి సుడిగుండాల మధ్యనుంచీ పడవ నడిపే తీరు నేర్పి మరీ వెళ్లేం?'' పడవ దిగి పిల్లాడు అన్నాడు.

''ఏం? ఎందుకనీ?''

''మళ్లీ ఆ ఒడ్డుకి రేవు దాటి వెళ్తానుగా మరి''

''ఎన్ని రోజుల తర్వాత తిరిగి వెళ్తావో చెప్పు. వింటాను. నువ్వు తిరిగి వెళ్లే దాకా నేనుండి పోతాను'' పిల్లాడి అందమైన చక్కటి మొహాన్ని చూస్తూ లక్ష్మీనాథుడు అడిగేడు.

''అదెలా కుదురుతుంది? తర్వాత మళ్లీ నది దాటి ఈ ఒడ్డుకి వస్తానే!''

డాక్టర్ పేషంటుతో :—నాకిదే మొదటిసారి లంగ్స్ ఆపరేషన్ చెయ్యటం. నేనాపరేషన్ చేస్తున్నప్పుడు మీరు ఊపిరి పీల్చడం మానెయ్యాలి లేకపోతే నాకు గుండేదో, లంగ్స్ ఏదో తెలియటం కష్టమవుతుంది. ఆ పైన మీ యిష్టం.

—వెలిచేటి శ్రీనివాసరావు, కాకినాడ

"దగ్గర దగ్గర ఇంకెన్ని రోజులు నేనుండాలో చెప్పు"

"అద్బే! ఈ ఒడ్డునుంచి మళ్ళీ ఆ ఒడ్డుకి వెళ్తాను"

"ఇలా ఎన్నిసార్లు నది దాటతావైతే"

"ఎల్లకాలం." నవ్వుతూ చెప్పేడు పిల్లాడు.

"అలాగే అయితే ఈ రేవులో నేనూ ఎల్లకాలం ఉంటాను." పిల్లాడి వేపు ముగ్ధుడై చూస్తూ లక్ష్మీనాధుడు అన్నాడు.

ఉన్నట్టుండి రాత్రి వెన్నెల కంపించింది. భానుమతి నదీజలం సన్నటి వెండి రేకలా జిగజిగ మెరిసిపోయింది. వాళ్లిద్దరకీ ఎదురుగా మరో నది బంగారపు రంగు పొంగు ముందుకు వస్తోంది. దాట్లో బంగారపు పడవ!. బంగారపు తెరచాప!



ఒణికిపోతూ లక్ష్మీనాధుడు ఆ వింత పిల్లాడివేపు చూసేడు.

"భానుమతీ రేవునుంచి నీకు సెలవు దొరికింది లక్ష్మీనాథ్! మహా సముద్రం దాటి నువ్వు మరో పెద్దఓడలోకి వచ్చేవ్! స్వర్గపురేవులో బంగారపు పడవ నడుపుతావ్!" మృదువుగా నవ్వుతూ ఆ పిల్లాడు చెప్పేడు.

* * *

(ఆధునిక బెంగాలీ సాహిత్యంలో శిశు సాహిత్య వేత్తగా శ్రీ సతీకాంత్ గుహ అగ్రగణ్యులు. ఈ సంవత్సరం బెంగాలీ శిశు సాహిత్యవేత్తగా 'మోచ పారితోషికం పొందేరు. అయన చి పిల్లల కథ లనేకం వ్రాసేరు. కథానిక నాటికలు, కవితలు వారు రచిస్తా వాటిల్లో పడవ మరకాడు లక్ష్మీనా 'అపురూపమైన కథ', 'పేరు లేని గు 'చరిత్రలో లేదు' మొదలైన క సంచయం. ఎర్ర కమలం-నీలకమ అను పుస్తకం విశేషంగా ఆదర పొందేయి. కొద్దిరోజుల క్రితం అ భారతి కవిసమ్మేళనం తరపున శ్రీ గ సాహిత్య సేవని ఉగ్గడించి సన్మా చారు.)

ఉదయించి నాలు గ్గంటలన్నా కాకముందే, ఉడుకెత్తించేస్తున్నాడు భానుడు. అర్జంటు పనున్న వాళ్ళూ, ఆఫీసుకెళ్ళవల్సినవాళ్ళూ తప్ప మిగిలిన వాళ్ళంతా, ీడ్లని వాటి మానాన వదిలేసి, ఇళ్ళల్లోనే కూర్చున్నారు.

పనేమీ లేకపోవటాన్నే కారణంగా ట్టుకుని వీధులన్నీ ఓ మారు సర్వే చేసి, ప్పుడే గుమ్మంలోకి అడుగు పెట్టాడు ుందర్రావు. పెడుతూనే సుడిగాలిలా చ్చి పడిందతడి చెల్లెలు.

"అన్నయ్యోయ్! నీకో శుభవార్త ప్పనా?' అంటూ.

''ఉండవే! నేను చెప్తానన్లేదూ?'' పి చెయ్యి చీరె కొంగుకే తుడుచుకుంటూ ంట యింట్లోంచి గబగబా వచ్చింది ుభద్రమ్మగారు. వస్తూనే కొడుకు ుహంలోకి ఆప్యాయంగా చూస్తూ ంది :

''నీకో మంచి కబురు చెప్తే నాకే స్తావురా?''

మనసులోని చిరబురల్తో పాటూ, ండలో ఉటపట్లాడుతూ వచ్చిన సుందర్రావుకి సహజ గుణమైన చిరాకు, మరో ాలు పెరిగింది. "ఈ నాన్చుడు ఏవిటి? చెప్పరాదూ?" ఒక్కసారి కసురుకున్నాడు. చిన్నబోయింది సుభద్రమ్మ ముఖం.

ఇంతలోకే చేతితో పొడుగాటి కవరుతో ప్రత్యక్షమయిందతడి చెల్లెలు.

''నీకు-ఉద్యోగమొచ్చిందన్నయ్యా!''

"సరే! అదేనా యింత హడావిడికీ కారణం? ఎలాగూ వస్తుందనుకొంటున్నదేగా!" విసురుగా ఆ కవరందుకుని, తన గదిలోకి పోయి, కుర్చీలో కూలబడ్డాడు సుందర్రావు.

ఒళ్ళు మండిపోయింది సుభద్రమ్మకి.

"ఉద్యోగమొచ్చిందిరా అని కొండంత సంతోషంతో చెప్తే, ఎలా తీసి పారేస్తున్నాడో!.... అయినా లేడిలా ఏవిటా గంతులు? పద వంటింట్లోకి, ఎంత పనేడుస్తోందో అక్కడ!'' కొడుకు మీది కోపం కూతురి మీద చూపిస్తూ యథాస్థానంలో ప్రవేశించిందావిడ.

''హుం! ఉద్యోగం.. దొరికింది!'' కవర్లోని కాగితాలు బయటికి లాగి, ఒక్కసారి అలాగే వాటికేసి చూసి, దీర్ఘమైన నిట్టూర్పొకటి విడిచాడు సుందర్రావ్.

''డిగ్రీ పొందిన మూడేళ్ళ తర్వాత! అది మాత్రం?''

గతమంతా పరిహాస పూర్వకంగా గంతులేస్తుంటే, భరించలేక, ఎడమ ముంజేత్తో కళ్ళు మూసుకున్నాడు బాధతో.

* * *